https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ز ذ జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

# 90. అల్ బలద్ — సూరతుల్ బలద్ — سورة البلد مكية 90

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| 1 ఈ నగరం (మక్కా) తోడుగా (నేను చెబుతున్నాను)! | లా ఉక్సిము బి హాజల్ బలద్ (1) | لَاۤ اُقۡسِمُ بِهٰذَا الۡبَلَدِۙ ① |
| 2 (ఓ ముహమ్మద్ – సఅసం)! నువ్వు ఈ నగరంలో స్వేచ్ఛావాసివి. | వ అన్త హిల్లుమ్ బి హాజల్ బలద్ (2) | وَاَنۡتَ حِلٌّۢ بِهٰذَا الۡبَلَدِۙ ② |
| 3 (మానవుల) కన్నతండ్రి (తోడుగా), అతను కన్న సంతానం (తోడుగా చెబుతున్నాను). | వ వాలిదివ్ వమా వలద్ (3) | وَوَالِدٍ وَّمَا وَلَدَۙ ③ |
| 4 నిశ్చయంగా మేము మనిషిని నిత్య కష్టాల్లో సృష్టించాము. | లకద్ ఖలక్నల్ ఇన్సాన ఫీ కబద్ (4) | لَقَدۡ خَلَقۡنَا الۡاِنۡسَانَ فِىۡ كَبَدٍؕ ④ |
| 5 ఏమిటి, తనపై ఎవరి అదుపూ, అజమాయిషీ లేదని అతను అనుకుంటున్నాడా? | అ యహ్సబు అల్ లయ్ యక్దిర అలైహి అహద్ (5) | اَيَحۡسَبُ اَنۡ لَّنۡ يَّقۡدِرَ عَلَيۡهِ اَحَدٌ ۘ ⑤ |
| 6 "నేను రాసులకొద్దీ ధనాన్ని ఖర్చుపెట్టాను తెలుసా!" అని అతను (గొప్పలు) చెప్పుకుంటున్నాడు. | యకూలు అహ్లక్తు మాలల్ లుబదా (6) | يَقُوۡلُ اَهۡلَكۡتُ مَالًا لُّبَدًا ؕ ⑥ |
| 7 ఏమిటి, తననెవరూ చూడలేదని అతను తలపోస్తున్నాడా? | అ యహ్సబు అల్ లమ్ యరహూ అహద్ (7) | اَيَحۡسَبُ اَنۡ لَّمۡ يَرَهٗۤ اَحَدٌ ؕ ⑦ |
| 8 ఏమిటి, మేమతనికి రెండు కళ్లను సృజించలేదా? | అ లమ్ నజ్అల్ లహూ ఐనైన్ (8) | اَلَمۡ نَجۡعَلۡ لَّهٗ عَيۡنَيۡنِۙ ⑧ |
| 9 ఒక నాలుకను, రెండు పెదవులను (చేయలేదా)? | వ లిసానవ్ వ షఫతైన్ (9) | وَلِسَانًا وَّشَفَتَيۡنِۙ ⑨ |
| 10 మరి మేమతనికి రెండు మార్గాలు కూడా చూపాము. | వ హదైనాహు న్నజ్దైన్ (10) | وَهَدَيۡنٰهُ النَّجۡدَيۡنِۚ ⑩ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ఼ — పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ఼ా అంటాము కదా! అలాగా. | خ ఖ఼ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ఼ అని ఉచ్చరించాలి. |
| ق క఼ — కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ గ఼ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ఼ూఁ...అగ఼ూఁ... అన్నట్లు; గ఼టర్ గ఼ూఁ... అన్న పావురపు కూతలోని గ఼ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ఼ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| 11 కాని అతను కఠినమైన కనుమను దాటిపోలేదు. | ఫల క్ఁతహ఼మల్ అ఼కబహ఼ (11) | فَلَا اقْتَحَمَ الْعَقَبَةَ ﴿١١﴾ |
| 12 కఠినమైన కనుమ అంటే ఏమిటో నీకు తెలుసా? | వమా అద్‌రాక మల్ అ఼కబహ఼ (12) | وَمَآ أَدْرٰىكَ مَا الْعَقَبَةُ ﴿١٢﴾ |
| 13 ఏ (బానిస లేక బానిసరాలి) మెడనయినా (బానిసత్వం నుండి) విడిపించటం. | ఫక్కు రక఼బహ఼ (13) | فَكُّ رَقَبَةٍ ﴿١٣﴾ |
| 14 లేదా ఆకలిగొన్న నాడు అన్నం పెట్టడం – | అవ్ ఇత్ఁ‌అ఼మున్‌ఁ ఫీ యౌమిన్‌ఁ జీ మస్‌గ఼బహ఼ (14) | أَوْ إِطْعٰمٌ فِي يَوْمٍ ذِي مَسْغَبَةٍ ﴿١٤﴾ |
| 15 బంధుత్వంగల ఏ అనాధకు గాని, | యతీమన్‌ఁ జా మక఼్‌రబహ఼ (15) | يَتِيمًا ذَا مَقْرَبَةٍ ﴿١٥﴾ |
| 16 మట్టిలో పడివున్న ఏ నిరుపేదకు గానీ (అన్నం పెట్టడం)! | అవ్ మిస్కీనన్ జా మత్‌రబహ఼ (16) | أَوْ مِسْكِينًا ذَا مَتْرَبَةٍ ﴿١٦﴾ |
| 17 అటుపిమ్మట, విశ్వసించి పర స్పరం సహనబోధ చేసుకుంటూ, ఒండొకరికి దయాదాక్షిణ్యాల గురించి తాకీదు చేసుకునేవారై పోవాలి. | త్సుమ్మ కాన మినల్ లజీన ఆమనూ వ తవాస్వౌ బి స్సబ్‌రి వ తవాస్వౌ బిల్ మర్‌హ఼మహ఼ (17) | ثُمَّ كَانَ مِنَ الَّذِينَ آمَنُوا وَتَوَاصَوْا بِالصَّبْرِ وَتَوَاصَوْا بِالْمَرْحَمَةِ ﴿١٧﴾ |
| 18 వీళ్ళే కుడిపక్షం వారు (భాగ్య వంతులు). | ఉలాఇక అస్హ఼ాబుల్ మైమనహ఼ (18) | أُولٰٓئِكَ أَصْحٰبُ الْمَيْمَنَةِ ﴿١٨﴾ |
| 19 మరెవరయితే మా ఆయతుల పట్ల తిరస్కార వైఖరిని అవలం బించారో వారు దౌర్భాగ్యులు. | వల్లజీన కఫరూ బి ఆయాతినా హుమ్ అస్హ఼ాబుల్ మష్‌అమహ఼ (19) | وَالَّذِينَ كَفَرُوا بِآيٰتِنَا هُمْ أَصْحٰبُ الْمَشْئَمَةِ ﴿١٩﴾ |
| 20 వారిని (అన్ని వైపుల నుంచి) అగ్ని చుట్టుముట్టుతుంది. | అ఼లైహిమ్ నారుమ్ ముఅ్‌స్వదహ఼ (20) | عَلَيْهِمْ نَارٌ مُّؤْصَدَةٌ ﴿٢٠﴾ |